WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epapertelugujyothidaily. in

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 120 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

## స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా?




- శాసనసభ నిబంధనలను ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా
- ఏజీని ప్రశ్నించిన హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై పిటిషన్ వేసిన ప్రభుత్వం
- వాదనలు వినిపించిన ఏజీ
- ప్లకార్డులు, వ్యతిరేక రాతలతో ఉన్న టీషర్టులు ధరించి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారన్న ఏజీ

హైదరాబాద్

అసెంబ్లీ బయట జరిగిన పరిణామాలపై హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దంటూ పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. మహిళా ఎమ్మెల్యేలు, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలంటూ డీజీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవరించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై అడ్వకేట్ జనరల్ - మిగతా 7లో



## నా వడోదరా అద్భుతం

- ప్రధాని మోదీ భావోద్వేగం
- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- అలకపాన్పు ఎక్కిన మేనమామకు ఇప్పుడు పని దొరికింది
- విపక్షాలపై మోదీ సెటైర్లు
- వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా ప్రాజెక్టులకు శ్రీకారం
- 2,800 కి.మీ. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తి
- 250కుపైగా ట్రక్కుల సరుకును ఒకే రైలులో తరలించిన ఘనత
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

# రెండోరోజూ అదే 'వేడీ'

- ఢీ అంటే ఢీ అన్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్
- అటు అసెంబ్లీలో, ఇటు బయట పోటాపోటీ వ్యూహాలు
- రాజకీయ ఆధిపత్యం కోసం రెండు పార్టీల ప్రయత్నాలు
- రాష్ట్ర మంత్రులు, అసెంబ్లీ కార్యదర్శితో పలుమార్లు భేటీ అయిన ముఖ్యమంత్రి
- తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై చర్యల విషయంలో మంత్రాంగం.. సస్పెన్షన్ తీర్మానంపై చర్చ
- అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, హరీశ్‌రావు మధ్య మాటల యుద్ధం



హైదరాబాద్

అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల ఢీ అంటే ఢీ రెండోరోజూ కొనసాగింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటిరోజు సోమవారం బీఆర్ఎస్ నేతలు నల్ల టీ షర్టులు ధరించి రావడం, వారు లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం, 'అనుచిత వ్యాఖ్యల వ్యవహారంతో'పరిస్థితి ఉద్రిక్తంగా మారడం తెలిసిందే. కాగా మంగళవారం కూడా అదే వాతావరణంలో ఉభయ సభలు జరిగాయి. ఈ అంశంపై రాజకీయ ఆధిపత్యం సాధించేందుకు రెండు పార్టీలు పోటీలు పడి వ్యూహాలు రచించాయి. ఇక అసెంబ్లీ బయట కూడా ఇదే తీరు కొనసాగించాయి. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీశ్‌రావుల మధ్య మాటల యుద్ధం - మిగతా 7లో

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..



- లక్నో టాప్, హైదరాబాద్ 19, విశాఖ 21
- స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో లక్నోకు అగ్రస్థానం
- 10 లక్షల జనాభా నగరాల కేటగిరీలో ఢిల్లీకి 21వ ర్యాంక్
- విశాఖతో కలిసి 21వ ర్యాంక్ పంచుకున్న దేశ రాజధాని నగరం
- గాలి నాణ్యతతో కాకుండా కాలుష్య నియంత్రణ చర్యల ఆధారంగా ఈ ర్యాంకులు
- హైదరాబాద్‌కు 19వ స్థానం, ముంబైకి 28వ ర్యాంక్

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ



- ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ, ఆర్థిక సహకారంపై చర్చ!
- సెప్టెంబర్ 11న భేటీ కానున్న మోదీ, పుతిన్
- అజెండాలో ఎస్‌యూ-57 విమానాల డీల్
- వెల్లడించిన క్రెమ్లిన్ అధికార ప్రతినిధి



## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్
- సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

# తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్



- ప్రకటించిన మండలి ఛైర్మన్
- శాసన మండలిలో తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిని సస్పెండ్ చేయాలని తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్
- సెషన్ మొత్తానికి సస్పెండ్ చేసినట్టు ప్రకటించిన ఛైర్మన్

హైదరాబాద్

శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్ సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది. అంతకుముందు సభాపతి గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ చేసిన తీర్మానానికి - మిగతా 7లో

## అరాచకాలను అరికట్టేందుకు అమిత్ షా శాఖ ఏం చేస్తోంది?

- ఢిల్లీలో మణిపురి సంగీతకారుడి కొట్టిచంపిన ఘటనపై రాహుల్‌గాంధీ స్పందన
- ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీలో భద్రత ఉందా అంటూ ప్రశ్న
- కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసుల తీరుపై విమర్శలు



## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

సెప్టెంబర్‌లో దక్షిణ ద్వీపకల్పంలో వర్షాల పరిస్థితి బలహీనంగానే ఉండే అవకాశం

ఏపీలో 45 శాతం, కేరళలో 24 శాతం వర్షపాతం లోటు

తెలంగాణలో 8 నుంచి 10 వరకు అక్కడక్కడా వర్షాలు



# ఏఐఐబీ సహకారంతో స్కూళ్లకు మహర్దశ

- ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త రూపు
- నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల (టీపీఎస్) ఏర్పాటు
- అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా టీపీఎస్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- కొత్తగా 73 టీపీఎస్‌ల నిర్మాణానికి తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు




హైదరాబాద్

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త రూపు ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల (టీపీఎస్) ఏర్పాటును వేగవంతం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా టీపీఎస్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కొత్తగా 73 టీపీఎస్‌ల నిర్మాణానికి తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ పాఠశాలల నిర్మాణానికి మొత్తం రూ.699.89 కోట్లను ఖర్చు చేయనున్నారు. ఇందులో రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.209.96 కోట్లు కేటాయించగా.. - మిగతా 7లో

# కాంగ్రెస్ ప్రభుత్వం 1000, రోజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన.



సంగారెడ్డి పట్టణంలో నిరసన తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు.
భారత రాజ్యాంగ నిర్మాత డా,, బి ఆర్, అంబేద్కర్ కు విగ్రహానికి మెమోరండం సమర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు.
పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్.
పి, మంజు శ్రీ జైపాల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్
ఎం ఏ అకీమ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,
కాసాల బుచ్చిరెడ్డి డిసిసిబి మాజీ వైస్ చైర్మన్.
డాక్టర్ శ్రీహరి బిఆర్ఎస్ జిల్లా నాయకులు.
చింత సాయినాథ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు.
మందుల వరలక్ష్మి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు.
అనురాధ రెడ్డి జిల్లా నాయకురాలు న్యాయవాది.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 8 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000, రోజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు అమలు పరచనందుకు, నిరసన తెలియజేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మెమోరండం సమర్పించడం జరిగింది.

**పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు నిరసనగా, ప్రజల పక్షాన బిఆర్ఎస్ నాయకులు గత వారం రోజులుగా నిరసనలు ధర్నాలు చేయడం జరిగిందన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం



లేదు, నిన్నటి రోజు అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసుల చేత అడ్డగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు, ఈ ముఖ్యమంత్రి వ్యవహారాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు.కాసాల బుచ్చిరెడ్డి సి డి సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వివిధ దశల్లో నిరసనలు ధర్నాలు రస్తారోకలు చేపట్టడం జరిగిందన్నారు. ఎంఏ అకీమ్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ వారిని అడ్డుకుంటూ, వారిని అరెస్ట్ చేయడానికి సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ నాయకులుగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. చింత సాయినాథ్ రాష్ట్ర యువ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, బిఆర్ఎస్ నాయకులను, ప్రజా ప్రతినిధులను అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. మందుల వరలక్ష్మి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. త్వరలో ఏ ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, వికలాంగులను, మహిళలను, మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, మీరు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. పి మంజు శ్రీ జైపాల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి సంగారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తర్వాత సొంత పూచికత్తుపై విడుదల



చేశారు. పోలీసులు అరెస్టును బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు వ్యతిరేకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కక్షసాధనలో భాగంగా కుట్రలో భాగంగా బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం, వారి పైన దాడి చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలనే అక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను కనీసం గౌరవించడం లేదన్నారు. మహిళల ఉసురు తగలకపోదన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్, పి మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ,ఎంఏ అకీమ్ రాష్ట్ర నాయకులు, కాసాలా బుచ్చిరెడ్డి సిడిసి మాజీ చైర్మన్, ఎస్ విజయేందర్ రెడ్డి మాజీ సి డి సి చైర్మన్ ,డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, చింతా సాయినాథ్ రాష్ట్ర యువ నాయకులు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు,మందుల వరలక్ష్మి రాష్ట్ర నాయకురాలు, అనురాధ రెడ్డి జిల్లా నాయకురాలు న్యాయవాది,కొండల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు, డి లక్ష్మీ మాజీ కౌన్సిలర్ ,కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఏం విటల్, వివిధ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, చీల మల్లన్న, పెద్ద గొల్ల ఆంజనేయులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , దిడిగి విటల్, జీవి శ్రీనివాస్, కసిని శ్రీకాంత్, డి మోహన్ ,సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, బి జలంధర్ రావు, లాడే మల్లేశం యాదవ్, పట్టణ యువత అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్, లాడే బాలు, చింతల సాయన్న, మల్లేశం యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోచం బావి మహేందర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు.

తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి.

రంగారెడ్డి జిల్లా ,పోచం బావి మహేందర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. పోచం బావి మహేందర్ సామాజిక సేవలో చురుకైన పాత్ర వహించారు. వారు ఉన్నత చదువులు చదువుకొని ఎంఈఓ పని చేశారు. ఎంఈఓ గా పనిచేసిన సమయంలో అనేకమంది విద్యార్థిని, విద్యార్థులకు చదువుకోవాలని ఆలోచన తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని లక్ష సాధనం ముందుకెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశబావి పౌరులుగా తయారవుతారని, మీరు మీ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని, గురువులను తల్లిదండ్రులను, గౌరవించాలని, మీరు ఉన్నత చదువులు చదివితేనే మీకు సమాజంలో గౌరవం దక్కుతుందని విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ చేశారు. ఆ విధంగా ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోడానికి ఆసక్తి కనపరిచి ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి కష్టపడ్డారు. ఈ విధంగా సమాజంలో



మార్పు తీసుకురావడానికి,పి మహేందర్ లాంటివారు చేసిన సేవలకు గుర్తింపుగా, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారు పి మహేందర్ చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేశారు. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్ జి ఓ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్, మరియు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి, మరియు వారి సొసైటీ ప్రతినిధులు మహేందర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఫౌండర్ అండ్ చైర్మన్ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్, మరియు పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో జనరల్ సెక్రెటరీ టిఎస్ ,వీరు అనేకమంది సమాజం కోసం చేసిన సేవలను గుర్తించి వారికి గౌరవ



డాక్టరేట్ అవార్డు ప్రధానం చేస్తున్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత మహేందర్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నన్ను గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసి మెమొంటో అందజేసి, సన్మానించి ,అవార్డు ప్రధానం చేసిన, డాక్టర్ ఆకుల రమేష్ కి, మరియు గూడూరు చిన్నారెడ్డికి, డాక్టర్ ప్రేమానందం కు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో టీం డైరెక్టర్స్ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై బాధ్యత పెరిగింది కాబట్టి భవిష్యత్తులో సామాజిక కార్యకర్తగా సోషల్ వర్కర్ గా పనిచేస్తానని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 8 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గంలోని 4, మండలాలు, 2 మున్సిపాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం సంగారెడ్డిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో (క్లాసిక్ గార్డెన్ లో )తేదీ 9 బి9 బి20 26 న సాయంత్రం నాలుగు గంటలకు4.00.జూఎ కు సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల ,కార్యకర్తల ,ప్రజా ప్రతినిధుల సమావేశం కలదు కాబట్టి కాంగ్రెస్ పార్టీ 4 మండలాల నాయకులు, 2 పట్టణాల నాయకులు, ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు, మరియు డిసిసి అధ్యక్షురాలు తూర్పున నిమలా జగ్గారెడ్డి విచ్చేస్తున్నారు. వీరి సమక్షంలో కమిటీలను ఎన్నుకోబడును. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కమిటీల నియామకం చేయబడును అని తెలియజేశారు.




## చేగూరులో విజయవంతంగా ఓటర్ల అవగాహన ప్రచారం



**ఎస్ఐఆర్ ప్రత్యేక శిబిరానికి విశేష స్పందన**

**ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని**

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 8 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన ప్రచారం, ఎస్ఐఆర్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. నందిగామ మండల తహసీల్దార్ సైదులు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన శిబిరంలో ఓటర్లకు అవసరమైన పలు సేవలను అందించారు. ఓటర్ ఐడీ వెరిఫికేషన్, కొత్త ఓట్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలకు సంబంధించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి ఓటు ముఖ్యమే ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకుని, ఎన్నికల్లో తప్పనిసరిగా వినియోగించుకోవాలని అధికారులు, నిర్వాహకులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్ఐ రామ్‌చందర్ రావు, పంచాయతీ కార్యదర్శి నవీన్ యాదవ్, వార్డు సభ్యులు రాజశేఖర్, బీఎల్ఓలు మంజుల, శివలీల, కారోబార్ భీమేష్ తదితర రెవెన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూండాలు దాడి చేయడానికి వస్తున్న వారికి పోలీసుల భద్రత .

**కెసిఆర్ కు మద్దతుగా రక్షణగా వెళ్తున్న బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టుల అడ్డగింత లా..**
**మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచే విధంగా పోలీసుల వ్యవహారాన్ని ఖండిస్తున్నాం.**




తెలుగు జ్యోతి తిరుపతి సెప్టెంబర్ 8 జిల్లా ప్రతినిధి.

అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను పోలీసు వారి చేత అడ్డగించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న నాయకులు.బి ఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టుల ఈరోజు గజ్వేల్ ఎర్రవల్లిలో నివాసమున్న కేసీఆర్ నివాసానికి బిఆర్ఎస్ నాయకులు వెళ్తుంటే నాయకులను అక్రమ అరెస్టులా కెసిఆర్ కు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు వెళ్తుంటే దారిలో అడ్డగించి అరెస్టు చేయడానికి బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కే చంద్రశేఖర రావు కె సి ఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిన్న ప్రకటించిన నేపథ్యంలో కేసిఆర్ కు అండగా నిలిచేందుకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు వారి ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ నాయకులు ఎర్రవల్లి కేసిఆర్ నివాసానికి బయలుదేరారు. కెసిఆర్ కు మద్దతుగా ఫామ్ హౌస్ వైపు వెళుతున్న సమయంలో తూప్రాన్ గేట్ వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ నాయకులుగా మేము తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, గారకుర్తి మాజీ సర్పంచ్ అరవింద రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు అంజిరెడ్డి, నర్సింలు, కుమార్, లను అడ్డగించి అరెస్టు చేశారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ కోసం తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిలబడతామన్నారు. మమ్మల్ని అడ్డుకున్న అరెస్టు చేసిన వెనక్కి తగ్గశీ ,తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు.

## మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగునికి కృత్రిమ కాలు అందజేత

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 08 (తెలుగు జ్యోతి) :



ప్రమాదంలో కుడికాలు కోల్పోయి గత ఐదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుడు తిరుమాల్‌కు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ చొరవతో కృత్రిమ కాలు అందజేశారు. గుంటూరుకు చెందిన తిరుమల్ విధి నిర్వహణలో జరిగిన ప్రమాదంలో కుడికాలు కోల్పోయారు. అప్పటి నుంచి రోజువారీ పనులు చేసుకోవడానికే తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయాన్ని నరేష్, మెరుగు శివకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. తిరుమల్ పరిస్థితిని తెలుసుకున్న శివకృష్ణ వెంటనే స్పందించి, అవసరమైన సహాయం అందించేందుకు భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునరావాస కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించారు. వారి సహకారంతో తిరుమాల్‌కు కృత్రిమ కుడికాలు (ఆర్టిఫిషియల్ రైట్ లెగ్) అందేలా చర్యలు చేపట్టారు. మంగళవారం కృత్రిమ కాలును అమర్చడంతో తిరుమాల్‌లో కొత్త ఆశలు చిగురించాయి. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా చేసుకునే అవకాశం లభించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంకీ సహకారం చేసినవారు భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, టెక్నీషియన్లు రఘు, మధు, స్వామి, చింతల విజయ్ కుమార్, రఘువరన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు దివ్యాంగుల తరఫున మెరుగు శివకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహణ






తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, టిఎన్జీఓస్ పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవో సంఘం కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్, కేంద్ర సంఘం సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, టీ ఎన్జీ ఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాలిద్, శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, పి ఆర్ ఓ జహంగీర్, ఏపిఆర్ఓ వహీద్, రామకృష్ణ, మహమ్మద్, టిజాక్ సిటీ చైర్మన్ శ్రీకాంత్, టిజాక్ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, టిఎన్జిఓ సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, చందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదా యాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ఎన్జీవో సంఘం నిరంతరం కృషి చేస్తూనే, ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందించేలా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ముజీబ్ అన్నారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం అదనపు సంచాలకులు శ్రీ సత్యనారాయణ రెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీ సోమిరెడ్డి, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ యాదయ్య, అదనపు అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ కార్యాలయ అదనపు అధికారి శ్రీ సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అదనపు అధికారి శ్రీ పూర్ణచందర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఉన్నత న్యాయస్థాన ప్రభుత్వ న్యాయవాదులు, అదనపు ప్రభుత్వ న్యాయవాదులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వహణలో టిఎన్జీఓస్ పాఠశాల విద్యాశాఖ కేంద్ర ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్, సీనియర్ నాయకులు ఎం.డి. ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు భాస్కర్, శ్రీ ఆర్. అశోక్, యుగేష్, రవి, జాయింట్ సెక్రటరీలు రమేష్, సుదర్శన్, జయంత్ రెడ్డి, ఠాకూర్, మొయిన్, పబ్లిసిటీ సెక్రటరీలు ఎం.వై. రవి, ఫెరోజ్ అహ్మద్, అరుణ జ్యోతి, ఆర్గనైజేషన్ సెక్రటరీలు కె. శ్రీనివాస్, శివ, ఎ. శేఖర్, కల్చరల్ సెక్రటరీ అఖిలుద్దీన్, ఈసీ మెంబర్లు యోగి, శివ తదితరులు సమన్వయం చేశారు.పాఠశాల విద్యాశాఖ ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని డా. ముజీబ్ ఆకాంక్షించారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఫోరం సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలి.





**అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ రేణుల వినతిపత్రం.**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం.. బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్.**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలో బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచనల మేరకు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన కార్యచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరుపై ఆగ్రహం...**

అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ప్రోత్సహించేందుకు అసెంబ్లీకి వచ్చినా ప్రజా ప్రతినిధులపై నిర్బంధాలు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, ఆకులను అంచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని అన్నారు.

**కెసిఆర్ పై వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు...**

మాజీ ముఖ్యమంత్రి ,బి ఆర్ యస్ అధినేత కెసిఆర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్నపల్లి శంకర్, వేముల వీరేశం చేసినట్టు ఆరోపిస్తున్న వ్యాఖ్యాలపై బిఆర్ఎస్ పేర్లు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తూ సంబంధిత ఎమ్మెల్యే పై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

**రోడ్డుపై బైఠాయించి నిరసన నాయకుల అరెస్టు...**

అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి, 420 హామీలు నెరవేర్చాలి, కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి తో పాటు, పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ వైస్ చైర్మన్, చింతా సాయినాథ్ రాష్ట్ర యువనాయకులు, తో పాటు టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాలను అణిచివేయలేరని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించినందుకు అరెస్టులు చేయడం సరికాదు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్లు కాసాలా బుచ్చిరెడ్డి, ఎస్ విజేందర్ రెడ్డి, ఎంఎ అకీమ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింతా సాయినాథ్ రాష్ట్ర నాయకులు, డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, మందుల వరలక్ష్మి రాష్ట్ర నాయకురాలు, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, బి జలంధర్ రావు కౌన్సిలర్ , లాడే మల్లేశం యాదవ్ కౌన్సిలర్ , అనురాధ రెడ్డి జిల్లా నాయకురాలు న్యాయవాది, ఏం విటల్ , పెద్ద గొల్ల ఆంజనేయులు, కొత్తపల్లి చక్రపాణి, చీల మల్లేశం, మధుసూదన్ రెడ్డి,డి లక్ష్మి మాజీ కౌన్సిలర్, నాగరాజుగౌడ్, డి మోహన్ నాయకులు, శ్రావణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామి, కసిని శ్రీకాంత్, జీవి శ్రీనివాస్, గిడికి విట్టల్ మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంగారెడ్డి పట్టణ వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ కట్ట మైసమ్మ ఆలయంలో ఆయుర్వేద చుక్కల మందు పంపిణీ..

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి :**

కొత్తగూడ ప్రశాంత్ నగర్ కాలనీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ మహాలక్ష్మి ఆలయంలో చిన్న పిల్లలకు అనగా పుట్టిన పిల్లల నుంచి 16 సంవత్సరాల వరకు పిల్లలందరికీ ఆయుర్వేదిక్ డ్రాప్స్ చేయబడును ఇవి పుష్యమి నక్షత్రము ప్రతి మాసంలో ఒకరోజు మూడు డ్రాప్స్ మాత్రమే వేసుకొని దీనివలన పిల్లలకు బుద్ధిమాంద్యము మరియు ఆరోగ్యరీత్యా ఏ అనారోగ్యమున ఈ రాశి వల్ల జ్ఞానం పెరిగి ఆరోగ్య పుష్టి పెరిగి పిల్లలు విద్యావంతులుగా అన్ని రంగాల్లో ప్రతిభ చూపెట్టడానికి ఈ చుక్కల మందు పనిచేస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ డ్రాప్స్ ప్రతినెల పుష్యమి నక్షత్రము రోజున సాయంత్రం ఐదు గంటల నుండి 6 గంటల వరకు వేయబడును ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని లాభపడగలరని కోరుచున్నాము వీటిని కొందరు దాతలు స్పాన్సర్ చేస్తున్నారు వారిలో జంగం గోచి పి నర్సింలు , కులకర్ణి, సత్యనారాయణ రాజు, ఎలాంటి నర్సింహ డాక్టర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ డ్రాప్స్ సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుంది వీటిని కొందరు దాతలు ప్రజలకు ఫ్రీగా చేస్తున్నారు కాబట్టి వీరిని అభినందిస్తూ ఇంకా కొందరు కూడా దాతలు ముందుకు రావాల్సిందిగా మనవి చేస్తున్నాం శ్రీ శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి టెంపుల్ కొత్తగూడ ప్రశాంత్ నగర్ కమిటీ తెలిపారు.



## పాఠశాలలను ఫైర్ ఎన్వోసీ నుంచి మినహాయించాలి



**ప్రస్తుతం ఉన్న పాఠశాలకు స్వీయ ధ్రువీకరణ తీసుకుంటే సరిపోతుంది**

**ఫైర్ శాఖ డైరెక్టర్ కు విన్నవించిన ట్రస్మా బృందం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (తెలుగు జ్యోతి) :**

ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాలలకు ఫైర్ ఎన్ఓసి ల నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నానక్ రామ్ గూడ లోని తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ (ఐ ఆర్ డి ఎ ) డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ కి ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఫైర్ ఎన్ ఓ సి పొందడం లో ఎకనామికల్ పాఠశాలల నిర్వహకులు పడుతున్న బాధలు, వాస్తవాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నూతన నిబంధనలు రూపకల్పనాలో తమ అభిప్రాయాలను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికె నడుస్తున్న పాఠశాలలకు కూడా ఫైర్ ఎన్ఓసి ని అడగడం సరికాదని ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. పాఠశాల నిర్వాహకుల వద్ద నుంచి స్వీయ ధ్రువీకరణ తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. డే స్కాలర్ స్కూల్స్ కమర్షియల్ క్యాటగిరిలో పరిగణించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సెట్బాక్ లో రిలాక్సేషన్ ఇవ్వాలని కోరారు. ఎన్ ఓ సి సర్టిఫికేషన్ ఫీజు నామినల్ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలను ఇతర వ్యాపార సముదాయాలు, హోటళ్లు, సినిమా థియేటర్లతో పోల్చి చూడవద్దని వాటికి పాఠశాలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలను ప్రత్యేక కేటగిరి కింద పరిగణించి నిబంధనలను సరళీకృతం చేయాలని కోరారు. ఇందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కె అనిల్ కుమార్, కోశాధికారి కె శ్రీకాంత్ రెడ్డి లు హాజరయ్యారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై ఆశాభావం.. కీసరలో రాష్ట్ర రెడ్డి సంఘాల సమీక్ష సమావేశం



**రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (తెలుగు జ్యోతి) :**

రాష్ట్ర రెడ్డి సంఘాలు, రెడ్డి జేఏసీ, రెడ్డి ఐక్య వేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో కీసరలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 8న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విరమించిన నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ హామీల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. రెడ్డి సంఘాల తరఫున చేపట్టిన కార్యక్రమాలపై, భవిష్యత్‌లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు సమీక్షించారు. రెడ్డి సమాజానికి సంబంధించిన సమస్యలు, సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా--ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సందర్భాల్లో సంఘటితంగా ముందుకు సాగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గోపు జైపాల్ రెడ్డి, ఏనుగు సంతోష్ రెడ్డి, పైళ్ల హరినాథ్ రెడ్డి, బుట్టెంగారి మాధవరెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, చందుపట్ల వెంకట్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, తుమ్మల మధుకర్ రెడ్డి, కంచర్ల మధుసూదన్ రెడ్డి, నీరుడుదయాకర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రాజా రెడ్డి, నారెడ్డి రవీందర్ రెడ్డి, పల్లె మోహన్ రెడ్డి, నర్సింహారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్ర రెడ్డి, దయాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాధికా రెడ్డి, పుష్పలత రెడ్డి, పోరెడ్డి కవితా రెడ్డి తదితర రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు."ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి" ధర్నాను తాత్కాలికంగా విరమించినప్పటికీ, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. హామీ అమలు దిశగా ప్రభుత్వం ముందుకు వస్తే సహకరిస్తామని, లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణపై మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకుంటామని నాయకులు పేర్కొన్నారు.

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ముందు, సెప్టెంబర్? 11న దిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ కానున్నారు. ఈ విషయాన్ని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మంగళవారం వెల్లడించారు. తాము కొత్త అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుపై భారత్‌తో చర్చల కోసం ఎదురుచూస్తున్నామని పెస్కోవ్? చెప్పారు. తమ ఎజెండాలో భారత్‌కు ఎస్‌యూ-57 విమానాల విక్రయం కూడా ఉందని ఆయన తెలిపారు. "భారతదేశం మా వ్యూహాత్మక భాగస్వామి. మేము భారత్?ను అత్యంత ముఖ్యమైన మిత్రదేశంగా పరిగణిస్తాం. ఇరుదేశాల నాయకుల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్య చెల్లింపుల్లో అధిక భాగం సొంత కరెన్సీల్లోనే జరుగుతోంది. ఇది క్రమంగా ఇంకా పెరుగుతోంది. రక్షణ, ఇంధనం, రవాణా, శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారం విస్తరిస్తోంది" అని పెస్కోవ్ పేర్కొన్నారు.

**మోదీ, పుతిన్ చాలా సన్నిహితులు**

దిల్లీలో సెప్టెంబర్ 12 నుంచి బ్రిక్స్ సదస్సు ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు రానున్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

**సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (తెలుగుజ్యోతి):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వనం సుధాకర్ తెలిపారు. ముజఫర్ అహ్మద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశంలో వారోత్సవాల కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు.భూమి, భుక్తి, విముక్తి, వెట్టిచాకిరీ నిర్మూలన, జాగీర్దారీ, పటేల్--పట్వారీ వ్యవస్థ రద్దు కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందని సుధాకర్ పేర్కొన్నారు. ప్రజల త్యాగాలతో సాగిన ఈ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగం చేశారని, గ్రామ స్వరాజ్యాలు ఏర్పడి, భూమి పంపిణీ జరిగిందని తెలిపారు. వారోత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్ బి.ఎన్. హాల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు గ్రామ, మండల, డివిజన్ కేంద్రాల్లో కార్యక్రమాలు, 17న అన్ని జిల్లాల కేంద్రాల్లో ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**సెప్టెంబర్ 30న ఎంఆర్‌ఓ కార్యాలయం ముందు మహాధర్నా**

శేరిలింగంపల్లి మండలంలో ఇంటి పట్టాలు, మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి రక్షించాలని, అధికారుల అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న శేరిలింగంపల్లి ఎంఆర్‌ఓ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎంసీపీఐ(యూ) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన



హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.సమావేశానికి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షత వహించగా కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్, కర్ర దానయ్య, అంగడి పుష్ప, జి. శివాని, జి. లలిత, కన్నా శ్రీనివాస్, డి. రంగస్వామి, బి.కె. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హరిప్రియ అభిషేక్ పాటిల్ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న మాజీ మంత్రి టీ హరీష్ రావు.

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**
**డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం.**
**డీ సీ ఎం ఎస్ ,మాజీ చైర్మన్ శివకుమార్.**

**తెలుగు జ్యోతి దినపత్రిక జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో ,పి అపర్ణ శివరాజ్ పాటిల్, సదాశివపేట పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ వారి కుమారుడు పి అభిషేక్ పాటిల్ ఎంగేజ్మెంట్ కార్యక్రమం సదాశివపేట పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 06 సెప్టెంబర్ న జరిగింది. ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి తన్నీరు హరీష్ రావు శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు హాజరై ,పి హరిప్రియ అభిషేక్ పాటిల్ ను ఆశీర్వదించి పుష్పగుచ్చం అందజేశారు. వారితోపాటు సంగారెడ్డి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్,



బిక్షపతి మాజీ కార్పొరేషన్ చైర్మన్, మామిళ్ళ రాజేందర్ రాష్ట్ర ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులు, డాక్టర్ శ్రీహరి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు,చింత సాయినాథ్ రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకులు, డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు ,ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, చీల మల్లన్న బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎం విటల్ కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల కార్యదర్శి మాజీ సర్పంచ్, జయ రాములు పిఎసిఎస్ మాజీ డైరెక్టర్, సదాశివపేట పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బంధువులు, కుటుంబ సభ్యులు స్నేహితులు ,తదితరులు పాల్గొని, పి హరిప్రియ అభిషేక్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే మన ఏకైక లక్ష్యం.

**డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి.**

**తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 8 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డిలో జరిగిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ సంఘటన సుజన్ అభియాన్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తూర్పు నిర్మల జగ్గారెడ్డి, హాజరైన ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ లింగం నాయక్.
రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలో జరిగిన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా కమిటీ ఎన్నిక కోసం ఏర్పాటుచేసిన సంఘటన సృజన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు నుండి దేశ ప్రజలకు సేవ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ ఆదివాసులకు ప్రత్యేక గుర్తింపుని ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ లింగం నాయక్ మాట్లాడుతూ ఆదివాసులు, యానాదులు, చెంచును, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి గిరిజనుడికి గుర్తింపు ఇచ్చేందుకు సంఘటన సుజన్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆసక్తి ఉన్నవారు జిల్లా కమిటీ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి



అనంత కిషన్, జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్, ఇంచార్జ్ కిషన్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 31 వ వార్డు కౌన్సిలర్ సతీష్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి.

**స్వచ్ఛ వాయు సర్వేక్షణ బి20 26 రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన సంగారెడ్డి మున్సిపాలిటీ 31 వ వార్డు.**

**తెలుగు జ్యోతి దినపత్రిక 8 సెప్టెంబర్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం, స్వచ్ఛ వాయు సర్వేక్షణబి20 26లో రాష్ట్రస్థాయిలో సంగారెడ్డి మున్సిపాలిటీకి గుర్తింపు లభించడంతోపాటు, 31 వ వార్డుకు, 10 లక్షల రూపాయల అవార్డు లభించిన సందర్భంగా వార్డు కౌన్సిలర్ జగ్గరి సతీష్ రెడ్డిని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డిలు సన్మానించారు.సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31 ,వ వార్డుకు సంబంధించి 100% డోర్ టు డోర్ కలెక్షన్, 60 శాతం ఫోర్స్ సెగ్రిగేషన్, వార్డుల్లో గ్రీన్ డెవలప్మెంట్, ప్రతి విధికి డ్రైనేజ్ క్లీనింగ్ చేపట్టడం వంటి అంశాలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డుతోపాటు వార్డు అభివృద్ధికి రూపాయలు 10, లక్షల రివార్డు సైతం లభించినట్లు కౌన్సిలర్ సతీష్ తెలిపారు. అవార్డు సాధించేందుకు సహకరించిన మున్సిపల్ చైర్ పర్సన్, కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ ఎస్.కె షఫీ ఆఫీస్, మున్సిపల్ కమిషనర్ తో పాటు ఇతర అధికారులకు, 31 వ వార్డు ప్రజలకు ఈ సందర్భంగా సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జగ్గారెడ్డి , డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె షఫీ ఆఫీస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు జార్జ్, కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు కూన



సంతోష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, వార్డు కౌన్సిలర్, జి సతీష్ రెడ్డి ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ మండలంలో 26 మందికి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక



**వారికి సత్కరించి అభినందనలు తెలియ చేసిన ఎంపీడీవో సౌమ్యశ్రీ.**
**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఎన్జీవో శ్రీమతి ఎలిజబెత్.**

**తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 8 తెలుగు జ్యోతి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండల పరిధి పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా 26 మంది ఎంపికైనారు. ఈ కార్యక్రమం కొండాపూర్ మండల కార్యాలయంలో జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 26 మందికి సర్టిఫికెట్లు అందజేసి శాలువాలతో ఘనంగా సత్క రించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సౌమ్య శ్రీ, మండల విద్యాధికారి ఎలిజబెత్ పాల్గొని ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ఎంపీడీవో సౌమ్యశ్రీ, మండల విద్యాధికారి ఎలిజబెత్ వారు మాట్లాడుతూ మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి, జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో మన మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలని, జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి మెరిట్ సాధించి మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు, ఆ విధంగా మీరు కృషి చేయాలి అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మంచిర్యాంకులు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరినారు. నేటి విద్యార్థిని విద్యార్థులే రేపటి భావి భారత పౌరులుగా తయారవుతారు కాబట్టి చిన్నప్పటినుంచే వారికి క్రమశిక్షణ, గురువులను, తల్లిదండ్రులను గౌరవించే పద్ధతి నేర్పాల అన్నారు. ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శు భాకాంక్షలు తెలియజేసి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం లు, గజిటెడ్ సంఘం అధ్యక్షులు, వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పీడీఐ టెక్నాలజీస్ సీటీఓ రఘు బొంగుల పర్యటన....





**ఏఐ వ్యూహం వెల్లడి....**

**తెలుగుజ్యోతి మాదాపూర్ సెప్టెంబర్ 9:**

నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా రిటైల్, పెట్రోలియం రంగాలకు టెక్నాలజీ పరిష్కారాలు అందిస్తున్న పీడీఐ టెక్నాలజీస్‌లి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రఘు బొంగుల సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు మాదాపూర్, జూబ్లీ ఎన్‌క్లేవ్‌లోని లిఎస్‌వీజీ బిల్డింగ్‌లిలో ఉన్న హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భారత ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహాన్ని వెల్లడించారు. ఉత్పాదకత పెంపు, వేగవంతమైన అభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత, కస్టమర్ కేంద్రిత సేవలపై దృష్టి పెట్టాలని, ఏఐ, నూతన సాంకేతికతలను ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో సమగ్రంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు కార్యాలయాల్లో కలిపి దాదాపు 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, భారత్ పీడీఐకి ముఖ్యమైన ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగిందని వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెంటర్ హెడ్ రవి మొచర్ల తెలిపారు. భారత బృందాలను మరింత విస్తరించి, గ్లోబల్ ఉత్పత్తుల్లో భాగస్వామ్యం పెంచుతామని ఆయన పేర్కొన్నారు.

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..

దేశవ్యాప్తంగా తీవ్ర వాయు కాలుష్యంతో సతమతమవుతున్న ఢిల్లీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకుల్లో ఆసక్తికరమైన ఫలితాన్ని సాధించింది. 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. తీవ్ర శీతాకాలపు పొగమంచు, విషపూరిత గాలి ఉన్నప్పటికీ.. బెంగళూరు (32వ ర్యాంక్), శ్రీనగర్ (26వ ర్యాంక్) వంటి నగరాలను ఢిల్లీ వెనక్కి నెట్టడం గమనార్హం. అయితే, ఈ ర్యాంకులు నగరాల్లోని గాలి నాణ్యతకు ప్రతిబింబం కాదు. కాలుష్య నియంత్రణకు నగరాలు తీసుకుంటున్న చర్యల ఆధారంగానే ఈ సర్వేను నిర్వహించారు. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో అగ్రస్థానంలో నిలవగా, ఇండోర్ రెండో స్థానంలో, జబల్‌పూర్ (195 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచాయి. ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గతేడాది 32వ స్థానంతో పోలిస్తే ఢిల్లీ తన ర్యాంకును మెరుగుపరుచుకోవడం విశేషం. ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో, పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్రం ఈ సర్వేను నిర్వహిస్తోంది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ నాయకులు అనుచుతు వ్యాఖ్యలను ఖండించిన దళిత సంఘ నాయకులు





**ఎమ్మెల్సీ తాతామదును వెంటనే భర్తరఫ్ దళిత సంఘాల నాయకులు**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 8

నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ 273వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ నాయకుల చేసిన అనుచిత వ్యాఖ్యలను, వారి తీరును ఖండిస్తూ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి సూచన మేరకు నిజాంపేట సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు ఎర్రోళ్ల విష్ణు 276 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గజ్జల మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలను వీరేందర్ రెడ్డి బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి ,బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత నాయకుడైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించిన బీఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉండి దళిత నాయకులను, దళితులను తీవ్రంగా అవమానించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సరికాదన్నారు. మీరు ఒక దళితుడికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి కేవలం మీరు కొద్ది నెలలలోనే వారిని అవమానించి పదవి నుండి తొలగించారని గుర్తు చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట వేస్తూ ఒక దళిత బిడ్డకు స్పీకర్గా, ఒకరికి డిప్యూటీ సీఎం గా ముగ్గురు దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. సోమవారం అధికారం లేదని విచక్షణ కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు మహిళ అధికారులు ఉన్నారన్న సోయను కూడా మర్చి వారి ముందరనే బనియన్లు ఇప్పి వారిపై ప్రతాపం చూపడం ఏంటి అని ప్రశ్నించారు. పోలీసులను ఇష్టం వచ్చినట్టు నానా బూతులు తిట్టిన మీకు సంస్కారం ఎక్కడ ఉందో తెలుపాలన్నారు. ఎమ్మెల్సీ తాత మధు, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు దళిత నాయకుడైన గడ్డం ప్రసాద్ కు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తాతామదును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని శాసనమండలి స్పీకర్ను కోరారు. దళితులపై నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

# బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుపై బగ్గుమన్న గుమ్మడిదల బిఆర్ఎస్ నాయకులు.





**420 హామీలను ,6 గ్యారంటీలు అమలు చేయాలి.**
**గుమ్మడిదల ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకులు మెమోరండం ఇచ్చారు.**
**420 హామీలను అమలు చేయాలి**
**గుమ్మడిదన ప్రజావాణిలో బిఆర్ఎస్ వినతి.**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకున్నందుకు నిరసనగా ధర్నా.**

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 7 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గుమ్మడిదలా మున్సిపల్ కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజ్ఞాపన పత్రం అందజేశారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందన్నారు, మహిళా ఎమ్మెల్యేలు అని చూడకుండా వారిని అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా ఎలా అసెంబ్లీ నడుపుతారని నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విధానాన్ని ప్రజల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలే అని తెలియజేశారు. ఈ విధానాన్ని మార్చుకోవాలని లేకపోతే రాబోవు రోజులో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# మహిళా ఎమ్మెల్యేల పై జరిగిన అవమానంపై బీఆర్ఎస్ నాయకుల నిరసన





**మహిళా ఎమ్మెల్యేలపై అనుచితంగా వ్యవహరించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 8

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం నాడు మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ని అవమానించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని అదేవిధంగా అనుచితంగా ప్రవర్తించిన పోలీసులను విధుల నుండి సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు నిజాంపేట సర్కిల్ బాచుపల్లి చౌరస్తాలో ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఇద్దరు మహిళ ప్రజాప్రతినిధులపై పోలీసులు వివక్ష కోల్పోయి అనుచితంగా వ్యవహరించడం ఎంతో దారుణమన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షా నాయకుల గొంతులు నొక్కి వేయాలని చూస్తున్నారన్నారు. మహిళా ప్రజా ప్రతినిధులపై జరిగిన ఘటనకు ముఖ్యమంత్రి పూర్తిగా బాధ్యత వహించి వెంటనే వారికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. ఇది కేవలం ఇద్దరు మహిళ ప్రజా ప్రతినిధుల నాయకురాలను అవమానించడం కాదని యావత్ తెలంగాణ మహిళలకు జరిగిన అవమానం అని పేర్కొన్నారు.ప్రతిపక్ష సభ్యుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, ఈ పరిణామాలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు.ఈ ధర్నాలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కాసాని వీరేశ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, ఆగం రాజు ముదిరాజ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, దేవి చందు ముదిరాజ్, జ్యోతి నరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సలీం, చంద్రగిరి సతీష్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సాంబశివ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఖాదరయ్య, మున్నా, పూజారి, వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అర్పిత, డివిజన్ అధ్యక్షులు జస్వంత్, మధుసూదన్, ప్రదీప్ ,మల్లేష్. సోషల్ మీడియా కన్వీనర్ విద్యాసాగర్ యూత్ లీడర్ ప్రవీణ్ గౌడ్, రాకేష్, సలీం, నవీన్,ఉద్యమకారుడు చంద్రయ్య, మహిళా నాయకురాళ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో రాబరీ కేసు ఛేదన... ముగ్గురు నిందితుల అరెస్ట్




**బంగారు చెవిదిద్దులు, ప్లాటినం ఉంగరం స్వాధీనం**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (తెలుగు జ్యోతి) :

జగద్గిరిగుట్ట: యెల్లమ్మబండ సిక్కు బస్తీలో ఇద్దరు వ్యక్తులను బెదిరించి, మహిళ వద్ద నుంచి బంగారు చెవిదిద్దులు, ప్లాటినం ఉంగరం దోచుకున్న రాబరీ కేసును జగద్గిరిగుట్ట పోలీసులు ఛేదించారు. ఈ ఘటన సెప్టెంబర్ 6న రాత్రి చోటుచేసుకోగా, బాధితులు కూకట్‌పల్లి నుంచి జీడిమెట్లకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు అడ్డగించి బెదిరించారు. అనంతరం వారిని రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి దాడి చేసి, మహిళ ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు.పోలీసులు అందించిన విశ్వసనీయ సమాచారంతో నిందితులు తిలిపిత్య దీపక్ సింగ్ (45), బౌరి రాచన్ సింగ్ (25), బురాని సుర్జిత్ సింగ్ (25)లను అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 4 గ్రాముల బరువున్న ఒక జత బంగారు చెవిదిద్దులు, ప్లాటినం ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సెప్టెంబర్ 8న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. చీకటి పడిన తర్వాత ఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి బెదిరించి ఆభరణాలు దోచుకోవడం వీరి నేర పద్ధతిగా పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఏ1పై గతంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రివేళ ఇంటి దొంగతనం కేసు ఉన్నట్లు వెల్లడించారు. డీసీపీ ఎన్.కోటి రెడ్డి, ఏసీపీ బాలగంగి రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఎన్.సురేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేంద్రరెడ్డి, ఎస్ఐ కె.శ్రీనివాస్, క్రైమ్ సిబ్బంది కేసును ఛేదించారు.

## ఆమదాలవలస తాలూకా శిష్టకరణ సంఘం కార్యవర్గ సమావేశం



**మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పం పంపిణీకి నిర్ణయం... స్వర్గస్థులకు సంతాప తీర్మానం.....**




తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస తాలూకా శిష్టకరణ సంఘం కార్యవర్గ సమావేశం ఈరోజు ఘనంగా జరిగింది. రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలు మరియు శ్రీ వినాయక వ్రతకల్పం పుస్తకాలను పంపిణీ చేయాలని సమావేశంలో చర్చించి నిర్ణయించారు.రేపటి నుండి సంఘ సభ్యులకు, భక్తులకు మట్టి విగ్రహాలు, వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా ఇటీవల మన కులంలో స్వర్గస్థులైన పెద్దలకు సంతాప తీర్మానం చేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సంఘం ఐక్యతను చాటుతూ, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్. మూర్తి, ప్రధాన కార్యదర్శి వి. శంకరరావు (మహేష్), ఎం. రవీంద్రబాబు, కె.వి. రాజారావు, బి. పార్వతీశం, ప్రసాద్, కె. ప్రహ్లాదరావు, బి. రమణమూర్తి, పి. విజయ్ కృష్ణ, బి. దామోదర్, కె.వి. రమణమూర్తి, ఎస్. శ్రీధర్, కె. రామారావు, డి. సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్క్వీజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండించిన కాంగ్రెస్ నేతలు





**తాతా మధును తాట తీస్తాం.. బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దహనం, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (తెలుగు జ్యోతి):**

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాతా మధు వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే తగిన రీతిలో సమాధానం చెబుతామని కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జే. సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్, తాతా మధు, నవీన్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటకూడదని, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల్ సర్పంచ్లు ఎర్రోళ్ల జగన్, దయానంద్ గుప్తా, బాసు నాయక్, గోవింద్ నాయక్, కొత్తూరు మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ పార్టీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగారం సురేష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, చిలక మారి నరసింహ, తేజేశ్వర్, నరసింహ గౌడ్, అక్కనిగూడ రాజు, గూడూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంద్లిమడుగు సిద్దు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అరెస్ట్ అప్రజాస్వామికం: దర్శ బాలకృష్ణ ఆగ్రహం...

**తాతా మధును భేషరతుగా విడుదల చేయాలని చింతకాని నుంచి డిమాండ్...**

**చింతకాని సెప్టెంబర్ 08 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;**




ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల తరపున బలమైన గొంతుకగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం పక్కా అప్రజాస్వామిక చర్య అని చింతకాని మండలం బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు దర్శ బాలకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు దిగడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు.

**దర్శ బాలకృష్ణ మాట్లాడుతూ....**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ లోపాలను, వైఫల్యాలను ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని గుర్తుచేశారు. ప్రశ్నించే నాయకులపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టులు చేస్తూ అణచివేత రాజకీయాలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే ముప్పుగా పరిణమించిందన్నారు. దఇటువంటి బెదిరింపులకు, అరెస్టులకు భయపడేది లేదని, అరెస్టుల ద్వారా ప్రజా ఉద్యమాలను గానీ, ప్రశ్నించే గొంతులను గానీ ఎప్పటికీ అణచివేయలేరని స్పష్టం చేశారు.?ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని, ప్రతిపక్షాలపై సాగిస్తున్న కక్షసాధింపు చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోనే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

సెప్టెంబర్ నెలలో వర్షాలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాల్లో మాత్రం వర్షాల తీవ్రత తక్కువగానే ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళలో ఇప్పటికే వర్షపాత లోటు కనిపిస్తోంది. మరోవైపు తెలంగాణలో రానున్న రోజుల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తాజా అంచనాల ప్రకారం దక్షిణ ద్వీపకల్పంలో రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితి ప్రాంతాల వారీగా మారనుంది.

**ఏపీలో 45 శాతం వర్షపాతం లోటు**

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 7 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే 45 శాతం తక్కువ వర్షం నమోదైంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అధిక వర్షపాత లోటు ఉన్న ప్రాంతాల్లో ఏపీ కూడా ఉంది. రానున్న రోజుల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురిసే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. అయితే వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 11 ప్రాంతంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్-- దక్షిణ ఒడిశా తీరాల సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**తెలంగాణకు వరుసగా వర్ష సూచన**

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాల అవకాశాలు క్రమంగా పెరగనున్నాయి. ఐఎండీ తాజా బులెటిన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత 12 నుంచి 14 వరకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అంటే తెలంగాణలో వెంటనే భారీ వర్షాల పరిస్థితి కాకుండా, రానున్న రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తాం - జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్...

**విలేకరి మంద సత్యానందం కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ ఆర్థిక సహాయం....**

**పిల్లల చదువు బాధ్యత యూనియన్‌దే: జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి....**

**బోనకల్ సెప్టెంబర్ 08 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;**




బోనకల్లు మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన 'విజన్ ఆంధ్ర' విలేకరి మంద సత్యానందం రోడ్డు ప్రమాదంలో చిన్న వయస్సులోనే మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్,కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వ సాగర్, జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంద సత్యానందం కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.మంగళవారం గోవిందాపురం (ఎల్) గ్రామంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ముందుగా సత్యానందం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన నగదును సత్యానందం భార్య సుమంతకు అందజేశారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ...**

సత్యానందం జర్నలిజం వృత్తిలో ఎంతో చురుకుగా పనిచేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాదకర సంఘటన తమను తీవ్ర కలవరపాటుకు గురిచేసిందన్నారు.సత్యానందం ముగ్గురు పిల్లల చదువుకు కావలసిన పూర్తి సహాయ సహకారాలను యూనియన్ తరపున అందిస్తామని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చారు.

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి - టిడబ్ల్యూజేఎఫ్...**

సొంత ఇల్లు లేని సత్యానందం కుటుంబానికి ప్రభుత్వం వెంటనే స్పందించి 'ఇందిరమ్మ ఇల్లు' మంజూరు చేయాలని అధికారులను కోరారు.ఇందిరమ్మ ఇంటి మంజూరు కోసం మండల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఈ విషయమై జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మండల నాయకులు జక్కుల రామారావు, మాగి ముఖేష్, తెల్లబోయిన సుమన్, గ్రామ సర్పంచ్ మంద కరుణతో పాటు పలువురు స్థానిక నాయకులు, విలేకరులు పాల్గొన్నారు

# ప్రజల మధ్య నిలిచిన నాయకుడు... పనితీరులో దమ్మున్న నాయకుడు "ఎమ్మెల్యే రవి అన్న"

**మా దళితులకి సంబంధమే లేదు అయినా ఇందులోకి మా దళితులని లాగొద్దు..**

**శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత స్పోక్స్ పర్సన్ "నవీరి చిన్నారావు "**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**




శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశంలో జరిగిన దళితలకు పొలిటికల్ సంబంధం ఏమిటని ఎమ్మెల్యే కూన రవికుమార్ పై విమర్శలు చేయడానికి సంబంధం ఏమిటని శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత స్పోక్స్ పర్సన్ నవీరి చిన్నారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ నరసన్నపేటలో మా దళితులకి సంబంధమే లేదు అయినా ఇందులోకి మా దళితులని లాగి ఆమదాలవలస ఎమ్మెల్యే అయినటువంటి కూన రవికుమార్ పై అవాకులు చవాకులు మాట్లాడ్డం సరికాదని నేను ఒకటి అడుగుతున్నాను మా దళితుబిడ్డలకి,అయ్యా దళిత బిడ్డల్లారా మీరు నిన్న పెట్టిన ప్రెస్ మీట్ మీరు మాట్లాడే మాటలకి ఏమైనా పొంతన ఉందా జడ్పీ సమావేశంలో జరిగిన సంభాషణ మీద దళితులు మద్దికి రావడానికి కారణం ఏమిటి, దళితులు మాట్లాడే అవసరం ఏమిటి ముందు దానికి ప్రశ్నకి సమాధానం చెప్పండి. వైసిపి వాళ్ళు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద వైసిపి కృష్ణ చైతన్య అనే వ్యక్తి అవాకులు చవాకులు పేలుతుంటే అయినా అబద్దాలు మాటలకి అడ్డు చెప్పి సమాధానం చెప్పాడు గాని ఎమ్మెల్యే కూన రవికుమార్ దాడి చేయలేదు అసలు కృష్ణ చైతన్య కుర్చీ ఎక్కడ ఉంది అలాగే ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎక్కడున్నారు ఎవరు ఎవరి దగ్గరికి వచ్చి మాట్లాడుతున్నారు దానికి సమాధానం చెప్పకుండా ఉంటారా లేకపోతే ఆయనకి సబ్జెక్ట్ ఏం తెలియదా అనుకుంటున్నారా నీకు ఇష్టం వచ్చినట్టు బయట మాట్లాడ్డం ఆ ముందు రోజు మీ మండలంలో జడ్పీ సమావేశంలో అవాకులు చవాకులుమాట్లాడావు అవి నలుగురు మధ్యలో మాట్లాడితే అయిపోద్దా కృష్ణ చైతన్య ఆడిన మాటలు ముందు మా దళిత సోదరులు గ్రహించి కృష్ణ చైతన్య మాట్లాడిన మాటలు ఏంటి, ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడిన మాటలు ఏంటి మీరు దానికి ముందు సమాధానం చెప్పండి. దానికి సమాధానం చెప్పుకోలేక మా ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద మీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అలాగే ఒకడంటోడు ఖబర్దార్ అని, అసలు మా దళితులు ఖబర్దార్ అని అనవలసిన పని ఏముంది. మా ఎమ్మెల్యే కూన రవికుమార్ దళితులకు ఏమైనా తిట్టాడా, ఏమైనా ధర్మాన కుటుంబానికి తిట్టాడా ఏంటి, మాటల్లో సమాధానం చెప్పాడు అంతే మా కూన రవికుమార్ గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు లోనా మీరు ఎన్ని పెన్షన్ తీశారో దానికి కౌంటర్ ఇచ్చారు మా ఎమ్మెల్యే కూన రవికుమార్ అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో భర్త చనిపోయిన వాళ్లకి ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేని పార్టీలో ఉన్నందుకు కృష్ణ చైతన్య మాట్లాడిన మాటలకి సిగ్గుండాలి అని అన్నారు. గత ప్రభుత్వంలో మీరు ఎక్కడైనా భర్త చనిపోయిన వాళ్లకి ఒక్క పెన్షన్ ఇచ్చినారా అని చెప్పండి అని అన్నారు. మా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే, ఈ నెలలోని భర్త చనిపోతే నెక్ట్స్ నెల రెండో తేదీకే మా కూటమి ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని అన్నారు. ఇది మా కూటమి ప్రభుత్వం గొప్పతనం అని అన్నారు. నర్సంపేటలో తిరగమోను,అక్కడ తిరగమోను ఇక్కడ తిరగమోను అని అనడం ఏంటి మా దళితులు మతి స్థితులేని మాటలు ఆడుతున్నారు, మీరు ఎవర్రా మాట్లాడడానికి మా ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద మీకేంట్రా తెలుసు తప్పుడు మాట్లాడకండి గుర్తుపెట్టుకోండి శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడైనా తిరుగుతారు మీకు ఆపే దమ్ముందా, మా లీడర్ కూన రవికుమార్ ని అని అన్నారు. మా లీడర్ కూన రవికుమార్ అభివృద్ధి చేసే వ్యక్తి కాబట్టే ఆరోజు జడ్పీ సమావేశంలో కృష్ణ చైతన్యకు మా కూన రవికుమార్ సమాధానం చెప్పారు. గత ప్రభుత్వ మీరు ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదు,ఇచ్చుంటే చూపించండి అని కూన రవికుమార్ అన్నారు. నువ్వు కూటం ప్రభుత్వ మీద అవాకులు చవాకులు మాట్లాడకు మా ప్రభుత్వంలో ఎన్ని పెన్షన్ వచ్చాయో నీకు తెలుసా ఒకవేళ తెలియకపోతే తెలుసుకొని మాట్లాడు అని కృష్ణ చైతన్య కు సమాధానం చెప్పారు. ఇందులో మా దళిత సోదరులకు సంబంధం లేదు. మా దళిత సోదరులుకు సంబంధం లేని విషయాలను మాట్లాడకూడదని ఆయన అన్నారు. మా ఆమదాలవలస నియోజకవర్గంలో వైసీపీ సోషల్ మీడియా ఒక కార్యకర్త పెట్టారు ఏమిటని తెలుసా మా ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద పోటీ చేయడానికి కుక్క నీ నిలబెట్టినగెలిపిస్తాము అన్న వైసిపి నాయకులు దానిని ఎవరికి అన్నారో మీరే సమాధానం చెప్పాలి అని మీ వైసీపీ నాయకులు కుక్కలా అని నవిరి చిన్నారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి దళిత నాయకులు, దళిత సంఘ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# రెండోరోజూ అదే వేఢీ'

-మొదటిపేజీ తరువాయి
సాగగా, కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం ముట్టడి కార్యక్రమం, కేసీఆర్‌ను ఉద్దేశించి ఆ పార్టీ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలు తాజా ఉద్రిక్తతకు, వివాదానికి దారి తీశాయి. మరోవైపు మహిళా పోలీసులపై బీఆర్ఎస్ సభ్యుల దురుసు ప్రవర్తనపై కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇక అసెంబ్లీ లాబీల్లోనూ ఇదే అంశం నడిచింది.

### ఎమ్మెల్యేలతో మంతనాలు


ఉదయం అసెంబ్లీకి రాగానే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి స్పీకర్ చాంబర్‌కు వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ప్రభుత్వం పక్షాన అండగా ఉంటామని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఓదార్చారు. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి తన చాంబర్‌లో రాష్ట్ర మంత్రులతో పలు దఫాలు సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిల విషయంలో అసెంబ్లీ వేదికగా ఏం చేయాలన్న దానిపై అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతితో చర్చించారు. ప్రభుత్వం తరఫున ప్రవేశపెట్టే తీర్మానం ఎలా ఉండాలి? భవిష్యత్తులో న్యాయ వివాదాలు రాకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే విషయాలపై మాట్లాడిన సీఎం.. ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని శాసనమండలిని కోరుతూ శాసనసభలో మంత్రి దామోదర రాజనర్సింహాతో తీర్మానం ప్రతిపాదింపజేసి, ఆమోదింపజేయాలని నిర్ణయించారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు కూడా పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించారు. కాంగ్రెస్ ముట్టడి కార్యక్రమాన్ని ధీటుగా ఎదుర్కోవాలని, ఎమ్మెల్సీలు మాత్రం సభలోనే ఉండాలని నిర్ణయించారు. తాతా మధు, నవీన్‌రెడ్డిల సస్పెన్షన్ నేపథ్యంలో నిరసనలు, ధర్నాతో బీఆర్ఎస్ నేతలు వాతావరణాన్ని మరింత వేడెక్కించారు.


### 'అనుచిత వ్యాఖ్యలపై'చర్చ..సస్పెన్షన్ తీర్మానం

మంగళవారం మధ్యాహ్నం సభ ప్రారంభమైన తర్వాత ప్యానెల్ స్పీకర్ స్థానంలోకి వచ్చిన కడియం శ్రీహరి సోమవారం నాటి అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై చర్చను ప్రారంభించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించగా, పలువురు మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడారు. ఆ తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యకు విజ్ఞప్తి తీర్మానం ప్రవేశపెట్టారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తర్వాత ఈ తీర్మానాన్ని సభ ఆమోదించి శాసనమండలికి పంపింది.

### స్పీకర్ మనస్తాపం..

తాతా మధు ఎపిసోడ్‌లో కాంగ్రెస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించింది. అసెంబ్లీలో మాట్లాడిన హరీశ్‌రావు వీలున్నంత వరకు తమ పార్టీ ఎమ్మెల్సీలకు మద్దతుగా నిలిచే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగానే స్పీకర్ ప్రసాద్‌కుమార్ కొంత ఆవేశానికి లోనయ్యారు. హరీశ్‌రావును ఉద్దేశించి ఆగ్రహంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల వైఖరి, హరీశ్‌రావు వ్యాఖ్యలకు స్పీకర్ మనస్తాపం చెందారు. ఉదయం సభను కొంతసేపు వాయిదా వేసిన అనంతరం చాలాసేపు ఆయన తన చాంబర్‌లోనే ఉన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు అసెంబ్లీ కార్యదర్శితో మాట్లాడారు. విలేకరులతో ఇష్టాగోష్టిలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ తర్వాత సభ లోపలికి వెళ్లిన ఆయన మనస్తాపం కారణంగా కొద్దిసేపు మాత్రమే సభా కార్యకలాపాలు నిర్వహించి, ప్యానల్ స్పీకర్ కడియం శ్రీహరికి సభాధ్యక్షత బాధ్యతను అప్పగించి వెళ్లిపోయారు.



### మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై..కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నేతలు మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మట్టా రాగమయి, పరి?ణికారెడ్డి, యశస్వినిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహిళా నేతలు కల్వ సుజాత, గుండు సుధారాణి, ఇందిరా శోభన్‌లు మహిళా కమిషన్‌ను కలిశారు. మహిళా పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించారని, వారి ముందే అర్ధనగ్న ప్రదర్శన చేశారని, అనుచితంగా వ్యవహరించారంటూ కమిషన్ కార్యదర్శి, సభ్యులకు ఫిర్యాదును అందజేశారు.

### తగ్గని బీఆర్ఎస్

-- అసెంబ్లీ లోపలా, బయటా ఆందోళనలు
-- నల్ల బ్యాడ్జీలతో సమావేశాలకు హాజరు
-- కాంగ్రెస్ చేపట్టిన కేసీఆర్ ఎర్రవల్లి నివాసం ముట్టడి కార్యక్రమంపై మండిపాటు
-- తాతా మధు, నవీన్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన, ధర్నా

ప్రదాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అసెంబ్లీ లోపలా, బయట అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం కొనసాగించింది. మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల బ్యాడ్జీలు ధరించి సమావేశాలకు హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన చర్చల్లో ప్రతిష్టంభన నెలకొనడంతో స్పీకర్ సభకు విరామం ప్రకటించారు. ఈ నేపథ్యంలో శాసనసభ లాబీల్లోని బీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. సభ లోపలా బయటా కాంగ్రెస్ అనుసరిస్తున్న ఎత్తుగడలపై చర్చించారు. ఎర్రవల్లిలో పార్టీ అధినేత కేసీఆర్ ఇంటి ముట్టడికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెళ్తున్నట్లు అందిన సమాచారంపై చర్చించారు. వారికి పోలీసులు సహకరిస్తున్నారని తెలియడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఎర్రవల్లికి వెళ్లాలని నిర్ణయించారు. అయితే పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిని సస్పెండ్ చేస్తారనే వార్తల నేపథ్యంలో ఎమ్మెల్సీలు మాత్రం సభలోనే ఉండాలని నిర్ణయించారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట

ఎర్రవల్లిలో కేసీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. అయితే రాజీవ్ రహదారి మీదుగా ఎర్రవల్లికి వెళ్లే క్రమంలో నగర శివారులోని బొల్లారం, హకీంపేట వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై నిరసన తెలుపుతూ తమ వాహనాల నుంచి దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలి నడకన ఎర్రవల్లికి బయలుదేరారు. అయితే హరీశ్‌రావుతో పాటు కొందరు ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకుని జవహర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలిపిన కేటీఆర్‌తో పాటు మరికొందరు ఎమ్మెల్యేలను బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. పార్టీ ఎమ్మెల్యేల అరెస్టు వార్తను తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున జవహర్‌నగర్, బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్లకు చేరుకోవడంతో ఉద్రిక్తత తలెత్తింది. బోయినపల్లి పోలీసు స్టేషన్ వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం తోపులాటకు, దాడికి దిగాయి. సాయంత్రం ఐదు గంటల వరకు నేతలను పోలీసు స్టేషన్‌లోనే నిర్బంధించిన పోలీసులు ఆ తర్వాత వదిలి పెట్టారు. పోలీసు నిర్బంధం నుంచి విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సాయంత్రం తిరిగి అసెంబ్లీకి చేరుకున్నారు.

### నిరసనలు..ధర్నా

తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల అసెంబ్లీ బయట పోలీసులు దురుసుగా వ్యవహరించారని, ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మంగళవారం శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చింది. మరోవైపు తమ పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిని అరెస్టు చేయడంపై మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ నిరసన తెలపడంతో సమావేశాలకు అంతరాయం కలిగింది. తర్వాత సాయంత్రం మధు, నవీన్‌కుమార్ రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. మండలి చైర్మన్ చాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. ప్రతిపక్ష నేత మధుసూదనాచారి నేతృత్వంలో జరిగిన నిరసనలో ఏకపక్షంగా సస్పెన్షన్ విధించి సభను వాయిదా వేసుకుని వెళ్లారని విమర్శించారు. సస్పెన్షన్‌కు సంబంధించిన శాసనసభ తీర్మానం కాపీని తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చ లేకుండా ఎమ్మెల్సీల సస్పెన్షన్‌కు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కొద్దిసేపు గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ.. ధర్నా నిర్వహించారు. ఆ తరువాత వారిని పోలీసులు అక్కడ నుంచి పంపించేశారు. మీడియా పాయింట్‌లో తాతా మధు మాట్లాడుతుండగా అసెంబ్లీ మార్షల్స్ ఆయనను అడ్డుకున్నారు. మధు, నవీన్‌కుమార్‌రెడ్డిని బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లడంతో బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్‌ను ఉద్దేశించి షాద్‌నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు మండిపడ్డారు.

# కమలంలో కనిపించని అగ్రెసివ్ అప్రోచ్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ రంగంలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సవాలును, అదే సమయంలో అపారమైన అవకాశాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు కావాల్సిన సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ అవకాశాలను ప్రత్యక్ష రాజకీయ ప్రయోజనాలుగా మలచుకోవడంలో బీజేపీ పూర్తి స్థాయిలో సఫలీకృతం కాలేకపోతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ స్థానాలను గెలుచుకుని, 35 శాతం మేర ఓటు షేర్‌ను సాధించి తన ప్రాభవాన్ని చాటుకున్నప్పటికీ, ఆ ఊపును క్షేత్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికలు మరియు నియోజకవర్గ స్థాయిలో నిలబెట్టుకోవడంలో పార్టీ కొంత తడబడుతోంది.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో వ్యక్తమవుతున్న అతిపెద్ద లోపం బలమైన నిలకడైన నాయకత్వం . ఉత్తర తెలంగాణలో పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా ఓటర్లను ఆకర్షించగల, సర్వామోదయోగ్యమైన అగ్రనేత కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తరచూ మారుతున్న వ్యూహాలు, నాయకత్వ మార్పులు, అంతర్గత విబేధాలు క్యాడర్‌లో గందరగోళాన్ని నింపుతున్నాయి. ప్రజల సమస్యలపై నిలకడగా పోరాటం చేస్తూ, ప్రతీ నియోజకవర్గంలో పార్టీని నడిపించే ఒక పవర్‌ఫుల్ ఫేస్ లేకపోవడం పార్టీ విస్తరణకు ప్రధాన ప్రతిబంధకంగా మారిందిపాక్షికంగా బిఆర్ఎస్ వైఖరి పట్ల సానుభూతి, మెత్తటి వైఖరి అవలంబిస్తుందనే ప్రచారం కూడా బీజేపీకి రాజకీయంగా నష్టం చేకూరుస్తోంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై కోపంతో ఉన్న ఓటర్లు లేదా కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి చెందుతున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూడాలంటే.. బీజేపీ స్పష్టమైన ప్రతిపక్ష పాత్రను పోషించాల్సి ఉంటుంది. బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతున్న ప్రతిసారీ ఆ పార్టీ స్థానాన్ని ఆక్రమించడంలో వెనకబడితే, ఆ ఓటు బ్యాంక్ మొత్తం తిరిగి కాంగ్రెస్ వైపునకో లేదా స్వతంత్రుల వైపునకో మరలే ప్రమాదం ఉంది.భవిష్యత్తులో బీజేపీ అధికార పీఠానికి చేరువ కావాలంటే, బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు



బ్యాంకును కైవసం చేసుకోవడమే ఏకైక మార్గం. ఒకప్పుడు బిఆర్ఎస్‌కు అండగా నిలిచిన గ్రామీణ, వెనుకబడిన వర్గాలు, తటస్థ ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు పక్కా ప్రణాళిక అవసరం. బిఆర్ఎస్ నాయకత్వం రెస్ట్ మోడ్‌లో ఉందనే భావన ప్రజల్లో ఉన్నప్పుడు, ఆ ఖాళీని బీజేపీ తన నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా భర్తీ చేయాలి. కేవలం హిందుత్వ ఎజెండా లేదా పార్లమెంట్ ఎన్నికల నాటి ఇమేజ్‌పైనే ఆధారపడకుండా, స్థానిక సమస్యలపై పోరాటం చేయాల్సి ఉంటుంది. అయితే ఈ మార్గం అనుకున్నంత సులువు కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ తన సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయి యంత్రాంగంతో బలంగా నిలబడింది. బిఆర్ఎస్ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో కాంగ్రెస్ సైతం తన మార్క్ చూపుతోంది. ఈ త్రికోణ పోటీలో బీజేపీ తన ప్రత్యర్థి కేవలం కాంగ్రెస్ మాత్రమేనని చాటిచెబుతూ, బిఆర్ఎస్ మిగిల్చిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి సమగ్రమైన సంస్థాగత నిర్మాణం చేపడితే తప్ప అనుకున్న లక్ష్యం సాధ్యం కాదు.రాబోయే రెండేళ్ల సమయం తెలంగాణ బీజేపీకి అత్యంత కీలకమైనది. పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధి దాటి, గల్లీ స్థాయి వరకు కమిటీలను బలోపేతం చేసుకోవడం, ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతలను ఆకర్షించడం మరియు ఓటర్లలో నమ్మకాన్ని కలిగించేలా ఏకీకృత నాయకత్వాన్ని తీసుకురావడం తక్షణ అవసరం. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, సానుభూతి రాజకీయాలను పక్కనబెట్టి అగ్రెసివ్ అప్రోచ్‌తో ముందుకు వెళ్తేనే తెలంగాణలో కమలం వికసించే అవకాశాలు మెరుగవుతాయి

## తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్

-మొదటిపేజీ తరువాయి
అసెంబ్లీ ఆమోదం తెలిపింది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రతిపాదించారు. స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోందని, సభా మర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోందని, మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోందని సభ తెలిపింది.
బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని, శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని శాసనసభ తీర్మానం చేసింది. రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిలో ఉండి కూడా అవమానం ఎదుర్కోవాల్సి రావటం బాధాకరమని దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఇద్దరు మండలి సభ్యులపైనా క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

### సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్

మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీల సస్పెన్షప్?ను బీఆర్?ఎస్ సభ్యులు ఖండించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను చట్ట విరుద్ధంగా సస్పెండ్ చేశారని శాసనమండలి ఆవరణలో బైఠాయించారు. తాతా మధు, నవీన్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

### తాతా మధు మాట్లాడకుండా అడ్డుకున్న మార్షల్స్

తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెన్షన్ అనంతరం ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. మీడియా పాయింట్‌లో తాతా మధు మాట్లాడుతుండగా మార్షల్స్ అడ్డుకున్నారు. సస్పెన్షన్ వేటు పడినందున ప్రాంగణంలో మాట్లాడవద్దని అధికారులు తెలిపారు. తాతా మధును అదుపులోకి తీసుకుని వ్యానులో తరలించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు బీఆర్?ఎస్?ఎల్పీలో ఆ పార్టీ సభ్యులు సమావేశమయ్యారు.

## ఏఐఐబీ సహకారంతో స్కూళ్లకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి
మరో రూ.489.93 కోట్లను ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రుణంగా సమకూర్చనుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి నిర్మాణ ప్రక్రియను వేగంగా చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నెలలోనే నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నట్లు టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గత ఫిబ్రవరిలో నిర్ణయించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం, అచ్చంపేట నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, గజ్వేల్‌లో ఒక టీపీఎస్‌కు అనుమతులు లభించాయి. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆరుట్ల టీపీఎస్ ఇప్పటికే ప్రారంభమైంది. మిగిలిన పాఠశాలల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిపాదించిన 95 పాఠశాలల్లో 73కి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పటివరకు మంజూరైన టీపీఎస్‌ల సంఖ్య 78కు చేరింది. మిగిలిన పాఠశాలలపై కూడా త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు భిన్నంగా టీపీఎస్‌లు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పనిచేయనున్నాయి. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కూడా అవసరమైన మౌలిక వసతులతో టీపీఎస్‌లుగా తీర్చిదిద్దనున్నారు. సాధారణంగా కనీసం రెండు నుంచి మూడు ఎకరాల స్థలం ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి.. వాటి పరిధిలోని సమీపంలోని మరో రెండు, మూడు పాఠశాలలను విలీనం చేసే విధానాన్ని అనుసరించనున్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమీపంలోని జూనియర్ కళాశాలలను కూడా ఈ సముదాయాల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.టీపీఎస్‌లలో విద్యార్థులకు తరగతి గదులతో పాటు క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, గ్రంథాలయాలు, కంప్యూటర్–సైన్స్ ల్యాబ్‌లు, ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రీప్రైమరీ నుంచి పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యను ఒకే క్యాంపస్‌లో అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పాఠశాలల విలీనం ద్వారా ఒక్కో టీపీఎస్‌లో విద్యార్థుల సంఖ్య కనీసం 1000 నుంచి 1500 వరకు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదవడం ద్వారా మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం, వనరులను సమర్థంగా వినియోగించడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందుతున్న నేపథ్యంలో.. టీపీఎస్‌లలో సాయంత్రం కూడా అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడమే టీపీఎస్‌ల ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.

## స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా?

-మొదటిపేజీ తరువాయి
సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు.



### చీఫ్ మార్షల్ పోలీసులకు సూచనలు చేశారు

సభను సజావుగా నడిపించే బాధ్యత స్పీకర్‌పై ఉంటుందని ఏజీ వాదించారు. ప్లకార్డులు, రాతలతో కూడిన నల్ల టీషర్టులతో శాసనసభలోకి ప్రవేశం లేదన్నారు. స్పీకర్ ఆదేశాలతో చీఫ్ మార్షల్ పోలీసులకు సూచనలు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ఎమ్మెల్యేలను అడ్డుకున్నారన్నారు. అసెంబ్లీ పరిసరాల్లో ర్యాలీలు, నిరసనలపై నిషేధం విధిస్తూ హైదరాబాద్ సీపీ ఆదేశాలు కూడా అమల్లో ఉన్నాయని ఏజీ వాదించారు. నల్ల టీషర్టులతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యేలను శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీసులు అడ్డుకున్నారని ఏజీ వాదనలు వినిపించారు.

### మహిళా పోలీసులతో అనుచితంగా ప్రవర్తించారు

విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుచితంగా ప్రవర్తించారని న్యాయస్థానం దృష్టికి ఏజీ తీసుకొచ్చారు. ఇతర పోలీసు అధికారులను కూడా దూషించారని ఏజీ తెలిపారు. నల్ల టీషర్టులు ధరించి ప్రజల్లో భయానక వాతావరణం సృష్టించేలా ఎమ్మెల్యేలు ప్రవర్తించారని ఏజీ కోర్టుకు తెలిపారు. ఎమ్మెల్యేలతో దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న కోర్టు ఉత్తర్వులను సవరించాలని ఏజీ కోరారు.

### స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా?

అయితే ఈ వాదనలపై స్పందించిన ధర్మాసనం, శాసనసభ నియమావళిని ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా అని ఏజీని ప్రశ్నించింది. పోలీసులు ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల పట్ల ఎందుకు అనుచితంగా ప్రవర్తించారని హైకోర్టు ప్రశ్నించింది. పోలీసులు ఎవరితోనూ అలా ప్రవర్తించలేదని, మహిళా ఎమ్మెల్యేలను లోపలికి వెళ్లకుండా అడ్డుకోలేదని ఏజీ వాదించారు. నియమావళిలోని విషయాలను శాసనసభ్యులకు ఘటన కంటే ముందే తెలియజేశారా అని హైకోర్టు ప్రశ్నించగా, సాధారణంగా అమల్లో ఉండే నిబంధనలేనని ఏజీ తెలిపారు.

### తెలంగాణ భవన్‌కు ఎందుకు తీసుకెళ్లారు

సభ్యులను అసెంబ్లీలోకి ప్రవేశించకుండా అడ్డుకునే అధికారం పోలీసులకు లేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది వాదించారు. చీఫ్ మార్షల్?కు స్పీకర్ ఆదేశాలున్నట్లు ఎలాంటి లేఖలు ప్రభుత్వం సమర్పించలేదన్నారు. ఎమ్మెల్యేలు ఏదైనా నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు కానీ పోలీసులు కాదని బీఆర్ఎస్ న్యాయవాది వాదించారు. నిన్న పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్?లో పేర్కొన్న అంశాలనే ప్రభుత్వం కౌంటర్?గా దాఖలు చేసిందన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని, భావిస్తే సదరు ఎమ్మెల్యేలను స్పీకర్ దగ్గరికి తీసుకెళ్లకుండా, అరెస్ట్ చేసి తెలంగాణ భవన్?కు ఎందుకు తీసుకెళ్లారని వాదించారు. సోమవారం నాటి కోర్టు ఉత్తర్వుల్లో ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో కోర్టు తీర్పును రిజర్వు చేసింది.

# కొత్తూరులో రూ.1.42 కోట్ల విలువైన హాష్ ఆయిల్ స్వాధీనం

**ఒకరి అరెస్ట్.. 11.319 కిలోల హాష్ ఆయిల్, సెల్‌ఫోన్ స్వాధీనం**

**కొత్తూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జునరెడ్డి**

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 8 (తెలుగు జ్యోతి):

కొత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో హాష్ ఆయిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా హాష్ ఆయిల్‌ను తరలిస్తూ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి మొత్తం 11.319 కిలోల హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకోగా, దాని విలువ సుమారు రూ.1.42 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు.
కొత్తూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్‌ఓటీ), షాద్‌నగర్ జోన్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఈ భారీ స్వాధీనం జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఇన్ముల్‌నర్వలోని పి అండ్ జీ కంపెనీ రోడ్డు దాటి వెళ్లిన అనంతరం అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విచారించగా లిహెచ్. ధృవ్ అలియాస్ ధృవ్ జోషి (30)లిగా గుర్తించారు. నిందితుడు మెద్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్‌కు చెందినవాడని, ప్రస్తుతం ఒడిశా రాష్ట్రంలో నివసిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

**11 ప్యాకెట్లలో హాష్ ఆయిల్**

నిందితుడి వద్ద ఉన్న కళాశాల బ్యాగ్‌ను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో 11 ప్యాకెట్లలో హాష్ ఆయిల్ లభించింది. ముదురు గోధుమ రంగులో చిక్కటి ద్రవ రూపంలో ఉన్న పదార్థాన్ని గుర్తించిన పోలీసులు, దానికి గంజాయి నుంచి తయారైన హాష్ ఆయిల్‌కు ఉండే ప్రత్యేకమైన ఘాటైన వాసన ఉన్నట్లు తెలిపారు. మొత్తం 11 ప్యాకెట్లలో కలిపి 11.319 కిలోల హాష్ ఆయిల్ ఉన్నట్లు నిర్ధారించారు.

**ఒడిశా నుంచి తీసుకొచ్చి.. కొత్తూరులో విక్రయానికి**

పోలీసుల విచారణలో నిందితుడు కీలక విషయాలను వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన రోహిత్ అనే వ్యక్తి వద్ద నుంచి హాష్ ఆయిల్‌ను తీసుకుని కొత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవసరమైన వారికి విక్రయించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు.అక్రమంగా హాష్ ఆయిల్‌ను రవాణా చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక లాభం పొందేందుకు కమిషన్ లేదా వాటా ప్రాతిపదికన పనిచేస్తున్నట్లు నిందితుడి విచారణలో వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న ఇతర వ్యక్తుల వివరాలను కూడా పోలీసులు సేకరిస్తున్నట్లు సమాచారం.

**హాష్ ఆయిల్‌తో పాటు సెల్‌ఫోన్ స్వాధీనం**

పోలీసులు నిందితుడి వద్ద నుంచి 11 ప్యాకెట్లలోని 11.319 కిలోల హాష్ ఆయిల్‌తో పాటు ట్విలైట్ పర్పుల్ రంగులో ఉన్న రియల్‌మీ 12ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్‌ను



స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న హాష్ ఆయిల్ విలువ సుమారు రూ.1.42 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు.కొత్తూర్ ప్రాంతంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో భారీ మొత్తంలో హాష్ ఆయిల్‌ను పట్టుకోవడం ద్వారా అక్రమ మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట వేసినట్లు అధికారులు పేర్కొన్నారు. నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కొత్తూర్ పోలీసులు తెలిపారు. హాష్ ఆయిల్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, ఎవరెవరికి సరఫరా చేయాల్సి ఉంది, ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నాగులవంచ జూనియర్ కళాశాలలో ప్రత్యక్షమై విచారించిన డీఐఈఓ రవిబాబు...

**వారం రోజుల్లో సమస్యల పరిష్కారానికి హామీ!...**

చింతకాని సెప్టెంబర్ 08 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;



చింతకాని మండలం నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) రవిబాబు మంగళవారం కళాశాలను ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయి విచారణ జరిపారు.?సబ్జెక్ట్ సిలబస్ పూర్తికాక ఇబ్బందులు పడుతున్నామని, బోధన సక్రమంగా సాగడం లేదని నిరసిస్తూ సోమవారం కళాశాల విద్యార్థులు ఖమ్మం - బోనకల్ ప్రధాన రహదారిపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం విదితమే. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి, స్వయంగా కళాశాలకు విచ్చేసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డీఐఈఓ రవిబాబు కళాశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే కళాశాల అధ్యాపకులతో సమావేశమై సిలబస్ పూర్తవ్వకపోవడానికి గల కారణాలను, తరగతుల నిర్వహణను ఆరా తీశారు.

**డీఐఈఓ రవిబాబు మాట్లాడుతూ...**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, బోధనా పరమైన సమస్యలన్నింటినీ వారం రోజుల్లోగా పూర్తిగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు.ఈ క్షేత్రస్థాయి విచారణ మరియు సమీక్షా సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్, స్థానిక ఎస్సై నరేష్‌తో పాటు పలువురు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకాని మండల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ అధ్యక్షుని గా కొలిచలం నాగేశ్వరరావు...



చింతకాని,సెప్టెంబరు 08 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:

ఫోటోగ్రాఫర్లకు ఐడీ కార్డుల ప్రాధాన్యత, కుటుంబ భరోసా, వృత్తిలో ఎదురవుతున్న సమస్యలు, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు. అనంతరం చింతకాని మండల ఫోటో గ్రాపర్ల నూతన కమిటీ అధ్యక్షులుగా కొలిచలం నాగేశ్వరరావు (నాగులవంచ), సెక్రటరీ తుడం ప్రసాద్(ప్రొద్దుటూరు), కోశాధికారి బందెల వీరబాబు (కోదుమూరు) లు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఎస్‌కే. హుస్సేన్ ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించారు.ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తానని చింతకాని మండల నూతన కమిటీగా అధ్యక్షులు కొలిచలం నాగేశ్వరరావు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తిలో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన చింతకాని మండల మాజీ కార్యదర్శి, కోశాధికారి, ఫోటోగ్రాఫర్ మిత్రులు, నేలకొండపల్లి మండలం, ఖమ్మం టౌన్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ మిత్రులకు నూతన కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఎస్‌కే. హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా కోశాధికారి తిరుపతిరావు, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు వేములూరు నాగరాజు, తెలంగాణ స్టేట్ ఎల్.ఈ.డి అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, జిల్లా సహకార దర్శి కిషోర్, అనిల్ గౌడ్, ఖమ్మం టౌన్ గౌరవ అధ్యక్షులు శేషగిరి, సంజురావు, బోనకల్ అధ్యక్షులు ప్రసాద్, సెక్రటరీ చైతన్య, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారావు, వైరా అధ్యక్షులు కృష్ణ, ముదిగొండ అధ్యక్షులు సామల కోటేశ్వరరావు, సెక్రటరీ అశోక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు వీరన్న, సెక్రటరీ రవి, కోశాధికారి గౌస్, రూరల్ గౌరవ అధ్యక్షులు సంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఇంద్రమ్మ ఇంటి నూతన గృహప్రవేశం - - సంతోషం వ్యక్తం చేసిన భూక్య కుటుంబం!...



బోనకల్ సెప్టెంబర్ 08 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

బోనకల్లు మండల పరిధిలో ఇంద్రమ్మ పథకం కింద మంజూరైన నూతన గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం అతిరథ మహారథుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. లబ్ధిదారులు భూక్య బోడి, వారి కుమారుడు భూక్య గోపి స్వాతి హరి దంపతులు తమ నూతన గృహంలోకి శాస్త్రోక్తంగా ప్రవేశించారు.ఈ సందర్భంగా ఇల్లు పూర్తయి, గృహప్రవేశం చేయడంపై లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇంద్రమ్మ ఇల్లు తమ జీవితాల్లో వెలుగులు నింపిందని, సొంతింటి కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.ఈ శుభ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు పాల్గొని భూక్య గోపి దంపతులకు, కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంద్రమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమానికి యార్లగడ్డ కృష్ణయ్య,మరీదు శ్రీను,యార్లగడ్డ చిన్న నరసింహ,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గుగులోతు చందు ఇతర నాయకులు అన్నపాక అరుణ్, గుగులోతు వేణుగోపాల్, మోర్ల వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్దతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్విస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

## అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామీలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామీని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లాడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

## అంబేద్కర్ నగర్‌లొ బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమారభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తిలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22o ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోటీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది.

## నిలిపి ఉంచిన టిప్పర్‌ను ఢీకొని యువకుడి మృతి...

**రేడియం లైట్లు, సిగ్నల్స్ లేకుండా రోడ్డుపై లారీ నిలిపిన డ్రైవర్...**

**బోనకల్ పోలీస్ స్టేషన్‌లో (బిఎన్ఎస్) సెక్షన్ 106(1) కింద కేసు నమోదు..**

బోనకల్ సెప్టెంబర్ 08 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

సరైన ముందస్తు జాగ్రత్తలు లేకుండా, ఎలాంటి సిగ్నల్ లైట్లు వెలిగించకుండా రోడ్డుపై నిలిపి ఉంచిన లారీ (టిప్పర్) ఒక యువకుడి ప్రాణాన్ని బలిగొంది. ఈ విషాదకర సంఘటన బోనకల్ మండలం కలకోట గ్రామ శివారులోని ఆర్ అండ్ బి రోడ్డుపై చోటుచేసుకుంది.పోలీసులు మరియు బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి గోపి (30) అనే యువకుడు తేది 07.09.2026 రాత్రి సుమారు 09:00 గంటల సమయంలో సిరిపురం నుండి తన స్వగ్రామమైన కలకోటకు ద్విచక్ర వాహనం (టూ 04 జుఎ 0367) పై బయలుదేరాడు. కలకోట గ్రామ శివారులోని ఆర్ అండ్ బి రోడ్డుపైకి రాగానే, అక్కడ రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు కానీ, పార్కింగ్/సిగ్నల్ లైట్లు కానీ లేకుండా బాధ్యతారాహిత్యంగా నిలిపి ఉంచిన టిప్పర్ (ట్రా 39 ౬శ 6995) వెనుక భాగాన్ని గోపి ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో గోపి తల, ఛాతి, ముఖ భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తేది 08.09.2026 అర్ధరాత్రి సుమారు 00:30 గంటల సమయంలో గోపి తుదిశ్వాస విడిచాడు.చనిపోయిన గోపి తల్లి అబ్బూరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోనకల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసి, బోనకల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి అకాల మరణంతో కలకోట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

**ముగ్గురు పెడ్లర్లు అరెస్టు**

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది.

## తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు

**9 మంది నిందితుల అరెస్ట్ - 1.3 కేజీల గంజాయి స్వాధీనం**

**గుంటూరు** తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి పాల్పడుతున్న 9 మంది నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
తెనాలి డిప్యూటీ తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు.

**మొదటి దశ అరెస్ట్ - నందివెలుగు జంక్షన్**

సోమవారం సాయంత్రం 6.00 గంటలకు, తెనాలి మండలంలోని నందివెలుగు జంక్షన్ వద్ద బ్రిడ్జి కింద గంజాయి విక్రయాలు, సేవనం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ??ఈ సమాచారంతో తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ూఐ. నాయబ్ రసూల్, ఎస్.ఐ ఐ. ఆనంద్, తెనాలి డిప్యూటీ తహశీల్దార్ వీర్వోలు ఓూా ప్రసాద్, ఎఖీాలు గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ సమక్షంలో పోలీసులు దాడి నిర్వహించారు. దాడిలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న ం1 నుంచి ం5, ం8, ం9 వరకు మొత్తం 7 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**రెండో దశ అరెస్ట్ - గుంటూరు సప్లయర్లు**

అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గంజాయిని గుంటూరుకు చెందిన వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి తెప్పిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెల్లడించారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223